## Awareness program on road safety

**Usha Rama College** of engineering and technology conducted a road safety program to prevent accidents and to spread awareness on traffic rules. The traffic in charge officer **Narayana Swamy** has instructed the students on how to act when we come across accidents he said when someone has injured by an accident we should first inform the police and take care of them and check if there are any nearby hospitals. Also maintaining road Safety measures like wearing helmet and seat belts. Also said we must follow traffic rules without fail.

The principal Dr.G.V.K.S.V.Prasad has thanked **Narayana Swamy** and Atkuru SI Suresh for bringing awareness in students and also informed all the students that it is important to have driving license.











సాక్షి

ABN ఆంధ్రజ్యోతి

## రోడ్డు ప్రమాద బాధితులకు సాయమందించాలి

**ఉంగుటూరు:** రోడ్డు ప్రమాదబాధితులకు సాయమందించాలని మోటర్ వెహికిల్ ఇన్ స్పెక్టర్ నారాయణ స్వామి అన్నారు. మండలంలోని తేలప్రోలు ఉషారామ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యాన రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రత సూచనలు పాటించాలని సూచించారు. డ్రైవింగ్‌కు కావల్సిన అర్హతలు, రోడ్ సేఫ్టీ గుర్తులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆత్కూరు ఎస్ఐ సురేష్, ప్రిన్సిపాల్ జీవీకే ఎస్వీ ప్రసాద్ పాల్గొన్నారు.

14/08/2024 | Vijayawada(Penamaluru) | Page : 11
Source : https://epaper.sakshi.com/

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

**ఉంగుటూరు, ఆగస్టు 13 :** రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు రహదారి భద్రత, నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రాణానికి ముప్పుతెచ్చుకోవద్దని, గుడివాడ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్(ఎంవీఐ)నారాయణస్వామి విద్యార్థులకు సూచించారు. తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవింగ్‌కు కావాలిసిన అర్హతలు, రోడ్డు సేఫ్టీ గుర్తులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీట్‌బెల్ట్, హెల్మెట్‌లను తప్పనిసరిగా ధరించి రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా ప్రయాణం చేయాలన్నారు. త్రిబుల్ రైడింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్, అతివేగం ప్రమాదమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్కూరు ఎస్సై సీహెచ్ సురేష్, కళాశాల ప్రిన్సిపాల్ జీవీకేఎస్వీ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి.శ్రీహరిబాబు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా ప్రయాణం చేయండి: మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ నారాయణస్వామి



**ఉంగుటూరు,ఉదయతార, :** రోడ్డు ప్రమాదం అనేది చెప్పి రాదని ఎవరికైనా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ప్రమాదానికి గురైన వ్యక్తిని రక్షించుకోవడం మన బాధ్యతని గుడివాడ మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ నారాయణస్వామి అన్నారు. ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామంలోని ఉషారామ ఇంజనీరింగ్ కాలేజీ లో మంగళవారం ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ డ్రైవింగ్ కు కావాల్సిన అర్హతలు, రోడ్డు సేఫ్టీ గుర్తులను తదితర అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా ప్రయాణం చేయాలని సీట్ బెల్ట్, హెల్మెట్, త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్కూరు ఎస్ఐ సి హెచ్ సురేష్ , ప్రిన్సిపాల్ డాక్టర్ జి వి కె ఎస్ వి ప్రసాద్ పాల్గొన్నారు.